## దీపం చెప్పిన కతలు

గోపిని కరుణాకర్

# గోపినోళ్ళ చెరువు

గొంతు సవరించుకుని గోపినోళ్ళ చెరువు కత నెత్తుకునింది పెద్దింటిదీపం.

ఇది ఇప్పటి కతగాదు. గోపినోళ్ళ వంశవృక్షం మొలకెత్తి మోసులేసే కాలం నాటి కత. చెంగమ్మ కొత్తగా కాపురానికి వచ్చినప్పటి మాట.

తూర్పు చేన్లో మడక కట్టినాడు గోపిని కదిరెప్పనాయుడు. మొగునికి సంగటెత్తుకోని యలబారింది చెంగమ్మ. సవటొంకలోకి వచ్చేసరికి ఎవరో ఎనకాలే నడిచినట్టనిపించింది.

ఘల్లుఘల్లున గజ్జెల శబ్దం వినిపించింది.

గబుక్కున వెనక్కి తిరిగి చూసింది. ఎవరూ కనిపించలేదు. పసుపు పచ్చని పూలతో తంగేడు చెట్టు గాలికి ఊగతా వున్నింది.

నట్టనడి ఎండ. ఎగజూస్తే పొద్దు కండ్లల్లో పొడుచుకుంటా వుండాది.

మల్లా నాలుగు అడుగులేసింది.

మల్లా ఘల్లుఘల్లున గజ్జెల శబ్దం వినిపించింది.

గుండె జల్లుమనింది. వెనక్కి తిరిగి చూడకుండా గబగబా ముందుకు అడుగులేసింది. చేనుకాడికి పొయ్యి సంగటి ఆకులో పెట్టి మొగునికి చెప్పింది.


ముద్ద తుంచి నోట్లో పెట్టుకోబోయి ఆ మాటకి నవ్వినాడు.

“నీ వెంట పడింది దెయ్యమో భూతమోగాదు. మా గోపినింటి ఆడబిడ్డ మూలస్తానమ్మ. కొత్తగా కాపరానికి వచ్చినావు గదా! నీకేమన్నా చెప్పాలనుకుంటా వుండాదేమో'' అన్నేడు కదిరెప్పనాయుడు.

సంగటి పెట్టేసి ఇంటికి తిరిగి పోతావుంటే తంగేడు చెట్టుకింద ఓ పండు ముత్తయిదువు కుర్చోని వున్నింది.

ఆమెని చూసి కొంచెం భయపడింది చెంగమ్మ.

చెంగమ్మని చూసి పిలిచింది. భయపడతానే





## స్టేజీ మీద జీనత్!!!

జీనత్‌అమన్ ఏ క్షణాన పెళ్లిచేసుకుందోగానీ పాపం అన్నీ కష్టాలే. సంవత్సరాల తరబడి మజర్‌ఖాన్ అనారోగ్యం, అతను చనిపోయాక కొడుకులిద్దరూ మేనత్తల వైపు చేరి తల్లి మీద కక్ష సాధింపులూ... ఒక గోల కాదు. ఇప్పుడు అన్నీ ఒకటొకటిగా పరిష్కారమై, కాస్త తెరిపిన పడింది. కానీ సినిమాలకు మాత్రం పనికిరాకుండా తయారయింది. అసలివాళ ముంబై సినిమా హీరోయిన్‌కు మోడర్న్‌లుక్ తెచ్చిన ఖ్యాతి ఆనాడు జీనత్‌దే. అప్పట్లో ఆమె యువతరానికి కలలసుందరి. ఇండియన్ మెర్లిన్ మన్రో. జీనత్ ఇప్పుడు తాజాగా నాటకాల మీద దృష్టి పెట్టింది. సినిమాగా వచ్చిన 'ది గ్రాడ్యుయేట్'లో మిసెస్ రాబిన్‌సన్ వేషాన్ని అభినయించనుంది. జీనత్ ఆ పాత్ర కోసం సిగరెట్లు తాగాలి. మందు కొట్టాలి. స్టేజీమీద ఆమె కొత్త సెక్స్ సింబల్‌గా అవతరించడం ఖాయం అంటున్నారు అభిమానులు. చూడాలి.

దెగ్గిరికి పోయింది.

''కాల్లో ముల్లిరిగింది కొడకా! కొంచెం కుట్టవా?'' అని అడిగింది.

చెంగమ్మ నెత్తిమింద వుండే సంగటి పుడకని దించి తంగేడు చెట్టు నీడన కుర్చునింది.

ముఖమంతా పసుపు పూసుకునింది. మొలిచే పొద్దుని తీసిపెట్టుకున్నట్టు గుండ్రంగా ఎర్రని బొట్టు. ముక్కుకి ముక్కెర. చెవుల్లో రాళ్ల కమ్ములు. చేతులనిండా మట్టి గాజులు. బంగారంచు కుంకు మరంగు నేత చీర కట్టుకునింది.

కాళ్ళకి గజ్జెలు కట్టుకునింది.

కాలుతీసి వొళ్ళో పెట్టుకుని, కంట్లో నలుసుని తీసినంత జాగర్తగా కాళ్ళోని ముల్లుని తీసింది చెంగమ్మ.

''నీ చేతి మహెత్తేమోగాని చేత్తో తీసేసినట్టు నొప్పి తగ్గిపోయింది'' అనింది ఆమె.

వస్తానని చెప్పి పైకి లేసింది చెంగమ్మ.

''పోదువులే కూర్చో. నీతో చానా మాట్లాడాలి. ఇంతకీ నేను ఎవరనుకున్నావు?'' అని అడిగింది.

''నాకేం తెలుసు? నిన్ను ఇప్పుడే చూస్తా వుండాను'' అని చెప్పింది చెంగమ్మ.

''నేనెవరో చెప్పేదానికే నీవెంటపడినాను. నువ్వేమో దెయ్యమనుకుని పరిగెత్తినావు. నా పేరు మూలస్తానమ్మ'' అని చెప్పింది.

''నువ్వేనా మా ఇంటి ఆడబిడ్డ మూలస్తానమ్మవి'' అనింది చెంగమ్మ.

''మీ ఇంట్లో మూలనుండే వడ్లకాగులో పుట్టినాను. పంచభూతాలు చెరపడితే శిలనైనాను'' అని చెప్పింది మూలస్తానమ్మ.

''ఏం కావాలో చెప్పు? నీ కోరిక తీరుస్తాను'' అనింది చెంగమ్మ.

''నాకు మిద్దెలొద్దు మేడలొద్దు. పట్టుకోకలూ నగలూ వద్దు. కొత్తొడ్లతో పరవాణ్ణం వండి, గండదీపపు తలిగేసి, పసుపు కుంకాలు ఇస్తే చాలు'' అనింది మూలస్తానమ్మ.

''వచ్చే సుక్కురారం నీ మొక్కు తీర్చుకుంటాలే'' అని చెప్పి పైకి లేసింది చెంగమ్మ.

''అట్నే నీ మొగునితో ఓ మాట చెప్పు. అద్దో ఆ కమ్మోళ్ళ కొండా, ఆ పాలకొండా వుండాది గదా! వాటికి మద్దెన ఒగ చెరువుని తవ్వమను. అచ్చులూ పచ్చులూ, సమస్త జీవరాసులు గొంతు తడుపుకునే దానికి నీళ్ళు లేక కటకటలాడతా వుండాయి. చెరువు నిండితే బీడు భూములన్నీ పచ్చపచ్చగా ఊపిరి పోసుకుంటాయి'' అని చెప్పింది మూలస్తానమ్మ.

మాపటేల మొగుడు ఇంటికి రాగానే ఉడుకుదుగ్గా నీళ్ళు కాగపెట్టి వీపు రుద్దతా మూలస్తానమ్మ గురించి చెప్పింది.

''సరే వచ్చే సుక్కురారం నువ్వు మొక్కు తీర్చు. రేపు మద్దిస్తంలో ఊరి పెద్దలకి ఈ మాట చెప్తాను. వాళ్ళ అనుమతి తీసుకోని, ఊరంతా కలిసి చెరువుని తవ్వుదాం'' అన్నేడు కదిరెప్ప నాయుడు.

మర్నాడు మద్దెస్తంలో కుర్చున్నప్పుడు చెరువు సంగతి చెప్పినాడు కదిరెప్పనాయుడు.

''చెరువుని తవ్వడమంటే మాటలా?'' అన్నేడు ఒగడు.

''రాజాతిరాజులకే చెరువును తవ్వడం సాద్దెంగాదు. మనమెంత అరగాసు మనుషులం'' అన్నేడు ఇంగొకడు.

''రాజుగారి అనుమతి లేకుండా ఏ పని చేసేదానికి లేదు. రేపు బంగారుపాలెం మండలాదీసుడు వస్తా వుండాడు. ఆయన చెవిలో ఈ మాట వేస్తాను'' అన్నేడు ఆ ఊరి దొరవారు.

మరుసటిరోజు బంగారుపాలెం మండలాదీసుడు వచ్చినాడు.

ఆయనకి చెప్తే ఆయన 'ధూం డాం అని' ఎగిరినాడు.

''దండయాత్రల మింద దండయాత్రలు చేస్తా అసలే ఖజానా ఖాళీ. ఇప్పుడు మీకు చెరువు తవ్వే దానికి దుడ్డు ఎక్కడనుంచి తెచ్చి ఇచ్చేది. చెరువూ లేదు. గిరువూ లేదు. ఎవరన్నా చెరువు మాట ఎత్తితే చెరసాలలో తోసేస్తా'' అని బెదిరించి సక్కాయలబారిపోయినాడు.

''చెరసాలలో వేసినా సరే నేను చెరువును తవ్వుతాను. మూలస్తానమ్మ కోరిక తీర్చుతాను'' అన్నేడు కదిరెప్పనాయుడు.

''నీకేమైనా పిచ్చిపట్టిందా? ఎందుకు కోరికోరి పాణంమిందకు తెచ్చుకుంటావు'' అన్నేడు దొరవారు.

''పాణం పాయినాసరే చెరువు తవ్వి తీరుతాను'' అని పదిమందిలో శపథం చేసినాడు కదిరెప్పనాయుడు.

* * *

మరుసటిరోజు నుంచి ఆలూమొగులూ చెరువుని తవ్వడం మొదలెట్టినారు.

పారాపలుగూ చేతపట్టినారు.

రాయిరప్పను దొల్లిస్తా వుండారు. చెట్లని నరికి చదును చేస్తా వుండారు. నేలని చెమటతో తడిపి చెరువును తవ్వతా వుండారు.

ఒగదినం,

మద్దేన్నం ఎండ మిడిసిపడతా వున్నింది.

ఆలూమొగులు కానగచెట్టు నీడన కుర్చోని సంగటి తింటా వున్నేరు.

ఇంతలో...

ఇద్దరు మనుషులు గుర్రాలేసుకోని వచ్చినారు.

దిగి గుర్రాలను కానగచెట్టుకు కట్టేసి చెమటలు కక్కుంటా నీడలోకొచ్చి నిలబడినారు.

ఒగాయన నడివయసులో వుండాడు. దిట్టంగా కండపట్టి నవనవలాడతా వుండాడు. కణాల మొగమైనా కళగా ఉండాది.

ఇంగొకాయన ముసలోడు. చెట్టంత మనిషి

నెరిసిపోయిన గడ్డాము, చేతిలో ఇత్తడి పొన్నుకర్ర పట్టుకోనుండాడు.

కొత్త మొగాలుగా కనిపిస్తా వుండాయి.

''ఎవరు నాయనా మీరు?'' అని అడిగినాడు కదిరెప్పనాయుడు.

''మాది చానా దూరం కన్నడ రాజ్జెంలే! నా పేరు కృష్ణప్ప, ఈ పెద్దాయన పేరు తిమ్మప్ప'' అని చెప్పినాడు.

''ఏం పనిమింద వచ్చినారు?'' అని అడిగినాడు.

''మేము ఎద్దుల వ్యాపారస్తులం. మీ రాజ్జెంలోని మేలైన దేశవు జాతి ఎద్దుల్ని పట్టుకోని పొయ్యి మా రాజ్జెంలో అమ్ముతాము. ఊట మాడే వేళయింది. ఆకలిమింద వుండాము. అంత అన్నం పెడతారా?'' అని అడిగినాడు కృష్ణప్ప.

''దానికేం భాగ్యం నాయన! మాకు కలిగింది మేము పెడతాము. కూడు వొండుకోలేదు. రాగి పిండి సంగటి, గురుగాకు పులగూర వుండాది. మీరు తింటారో? తినరో?'' అన్నేడు కదిరెప్పనాయుడు.

''మా కృష్ణప్పకి రాగిపిండి సంగటంటే పాణం. ఇక గురుగాకు పులగూర అమృతం గదా!'' అన్నేడు తిమ్మప్ప.

నారవాకులో సంగటి పెడితే గుంత చేసుకున్నేరు. గురుగాకు పులగూర వేసింది చెంగమ్మ.

ముద్దముద్దగా గురుగాకు పులగూరలో అద్దుకోని లొట్టలేస్తా తిన్నేరు. ఆఖరున ఆవు మజ్జిగలో రాగిపిండి సంగటిని కలుపుకోని చేతిని వేళ్ళని నాక్కుంటూ తృప్తిగా తిన్నేరు.

పైకిలేచి చేతులు కడుక్కోని,

''అన్నదాత సుఖీభవ! ఆకలిమింద వస్తే అమృతం పెట్టినారు'' అన్నేడు తిమ్మప్ప.

''ఇక్కడ మీరిద్దరు ఏం చేస్తా వుండారు?'' అని అడిగినాడు బ్రేవ్‌మని తేపతా కృష్ణప్ప.

''మేము చెరువుని తవ్వతా వుండాము'' అని పూసగుచ్చినట్టు జరిగినదంతా వాళ్ళకు చెప్పినాడు కదిరెప్పనాయుడు.

అంతా విని,

''మీకేమైనా పిచ్చిపట్టిందా! మీరిద్దరే చెరువు నెట్లా తవ్వుతారు?'' అని అడిగినాడు కృష్ణప్ప.

''మా రెక్కలు ముక్కలు చేసుకోని తవ్వుతాము'' అన్నేడు కదిరెప్పనాయుడు.

''మిమ్మల్ని మండలాదీసుడు చెరసాలలో పెట్టి మీ పాణాలు తీస్తే?'' అని అడిగినాడు తిమ్మప్ప.

''తీస్తే మళ్లా మేము ఉడతలుగా ఊపిరిపోసుకుంటాము. రాముడికి వారధి కట్టినట్టు ఈ నీళ్ళల్లో తడిసి, ఆ ఇసికలో పొర్లాడి చెరువు కడతాము'' అన్నేడు ఎంతో నిబ్బరంగా కదిరెప్పనాయుడు.

''మీ గుండె నిబ్బరం చూస్తావుంటే ముచ్చటేస్తా వుండాది. ఎండన పడివచ్చిన మాకు సంగటి పెట్టినారు. మాపటేల వరకూ మీతోపాటూ మేమూ చెరువుని తవ్వుతాము'' అన్నేడు కృష్ణప్ప.

వాళ్ళిద్దరూ పొద్దుగూకేంతవరకు చెరువుని తవ్వినారు.

పొద్దుపోతానే గుర్రాలనెక్కి యలబారిపొయినారు.

* * *

చెరువుని తవ్వతా వుండే సంగతి ఆనోట ఈ నోటా మెల్లమెల్లంగా చుట్టుపక్కల పల్లెలకి పాకిపొయ్యింది.

ఒక్కొరొక్కరుగా వస్తున్నారు.

గుంపులు గుంపులుగా వస్తున్నారు.

అక్కడే వుండి చెరువుని తవ్వడంలో సహాయ పడుతున్నారు.

దారినపొయ్యే బాటసారులు, సాధువులు నిలబడి చూసి చెరువుని తవ్వుతున్నది గమనించి వాళ్ళూ ఒగచెయ్యేసి ఉడతసాయం చేసిపోతా వుండారు.

ఒగరోజు ఎనిమిదిమంది పొలోమని వచ్చినారు.

పాటలు పాడతా, పద్దేలు కడతా చెరువు తవ్వేవాళ్ళ కష్టాన్ని మరిపిస్తా వుషారెక్కించినారు. వాళ్ళల్లో ఒగాయన భలేభలే మాటలు చెప్పి, కతలు చెప్పి నవ్వించినాడు.

ఈవిధంగా ఆడతా పాడతా ఆరు నెలల్లో చెరువును తవ్వినారు.

వానాకాలంలో చెరువు నిండింది, నిండిన చెరువుని చూసి ఆలుమొగులు మురిసిపొయినారు.

చెరువు అలలతో తొణికిసలేస్తా వుండాది.

గాజు పెంకుల్లా నీటిని కోస్తా ఈదతా వుండాయి చెరువుకోళ్ళు. వాటి కేళీవిలాసం చెప్పనలవిగానిది.

నీలాకాశాన్ని మేసిమేసి దప్పికగొన్న తెల్లమోడాలు చెరువులోకి వంగి నీళ్ళు తాగతా వుండాయి.

పగడాల దండని ఆకాశంలోకి ఇసిరేసినట్టు బెల్లాయిల గుంపు చెరువుమింద నుంచి ఎగిరిపోతా వుండాయి.

రెండు తాబేలు పిల్లలు గునగునా నడుచుకుంటా వచ్చి ఇసికలో పొర్లాడతా వుండాయి.

నీటిపై తేలి మిలమిలా మెరిసే పొద్దుని పొడుచుకు తింటా వుండాయి ఎల్లికొరదలూ, బుడ్డపక్కెలూ.

కానింటి ముగ్గులేస్తా వుండాయి ఎండ్రక్కాయలు.

చెరువు గట్టున కానగమాకులకి పొడుగు మూతి గూళ్ళు అల్లుకున్నేయి జీనిబాయి గువ్వలు.

సగం మునిగిన ఈత చెట్లు రెండు కొమ్మల్ని

## రాము సినిమాలో కత్రీనా

రామ్‌గోపాల్‌వర్మ కొత్త సినిమా 'సర్కార్' లో కత్రీనాకైఫ్ హీరోయిన్. మొదట ఈ సినిమా మేరియోపూజో 'గాడ్‌ఫాదర్' కథ అన్నారు. రాము కూడా మాటాడలేదు. కానీ ఇప్పుడు అలాంటిదేమీ లేదంటున్నాడు. కథ చాలా వరకూ మార్చేసామన్నాడు. కాకపోతే నేపథ్యం మాత్రం మాఫియా ముఠాల ఆధిపత్యపోరే. అమితాబ్ నాయకుడు. అభిషేక్ కూడా వుంటాడు.సంజయ్‌దత్‌కు మరో ముఖ్య పాత్ర ఇవ్వాలనుకున్న రాము ఇప్పుడు మనసు మార్చుకున్నాడు. స్టార్స్ జోలికి పోకుండా మళ్లీ గతంలో మాదిరే థియేటర్ నటులను తీసుకుందామనుకుంటున్నాడు. వాళ్లయితే నటులుకాక పాత్రలు కనిపిస్తాయని అతని ఉద్దేశ్యం. అన్నట్టే సినిమాలో మన కోట శ్రీనివాసరావు కూడా వున్నాడు.



నీళ్ళల్లోకి మంచి పసిపిలకాయల మాదిరి నీళ్ళని ఎగరజల్లుకుంటా ఆట్లాడుకుంటా వుండాయి.

పులులూ, జింకలూ, ఎనుగులూ సింహాలూ వైరం లేకుండా పక్కపక్కనే నీళ్ళల్లోకి దిగి గొంతు తడుపుకుంటా వుండాయి.

చెరువుకింది బీడు భూములన్నీ పచ్చపచ్చగా ఊపిరిపోసుకున్నేయి.

ఆ పచ్చని పొలాల్లో రెండు చేతులా వరి కంకుల్ని పట్టుకుని మూలస్తానమ్మ కొలువుతీరింది.

* * *

ఒగరోజు,

చెరువు కింద మడక కట్టి మడి దున్నతా వున్నేడు కదిరెప్పనాయుడు.

పంచిని గోసిపోసి కట్టుకున్నేడు. తలకు రుమాలు చుట్టినాడు. మంచి ఎండలో వొళ్ళు మరిచి దున్నతా వుండాడు.

ఇంతలో,

గప్పుడు గప్పుడని దుమ్ము రేపుకుంటా గుర్రాలమింద భటులొచ్చినారు.

భటులను చూసి దున్నడం ఆపినాడు కదిరెప్పనాయుడు.

''నువ్వేనా కదిరెప్పనాయుడు?'' అని గదమాయించి అడిగినాడు బానంత బొజ్జవుండే భటుడు.

''నేనే ఏమిటి సంగతి?'' అన్నేడు కదిరెప్పనాయుడు బెదరకుండా.

''నిన్ను రాయలవారు ఉన్నపళాన రమ్మన్నేడు'' అన్నేడు.

''నేను ఏమి తప్పు చేసినాను?'' అని అడిగినాడు కదిరెప్పనాయుడు.

''తప్పు చేసినావో ఒప్పు చేసినావో అవన్నీ మాకు తెలీదు. రాయలవారు రమ్మన్నేడు. యలబారు అంతే'' అన్నేడు మీసాన్ని మెలేస్తా.

''సరే వస్తాను. ముందు మీరు పొండి. నేను ఇంటికి పొయ్యి గుడ్డలేసుకోని వస్తాను'' అన్నేడు.

''అమ్మా... ఆశ దోసె అప్పడం వడ! ఆ సాకుతో పారిపోదామనే'' అని చెప్పి కదిరెప్పనాయుడి పెడరెక్కలు విరిచికట్టి బురద కాళ్ళతోనే పట్టుకోని పొయినారు.

శ్రీకృష్ణదేవరాయలు వసంత మండపంలో కొలువై వున్నాడు.

మంత్రులు, సామంతులు, అష్టదిగ్గజ కవులు, విప్రులు, పురప్రముఖులు, ఆడామగా, ముసలీ ముతకా, పిల్లాజెల్లాతో ఇసికేస్తే రాలనంతగా కిటకిటలాడతా వుండాది వసంత మండపం.

కదిరెప్పనాయుడ్ని ఎత్తుకోని పొయ్యి మండపం మద్దెన నిలబెట్టినారు.

దిగ్గున లేచి నిలబడినాడు శ్రీకృష్ణదేవరాయలు.

మంత్రులు, సామంతులు గూడా లేచి నిలబడినారు.

రాయలవారు సింహాసనం దిగి గబగబా పరిగెత్తుకుంటా పొయ్యి కదిరెప్ప నాయుడిని కౌగిలించుకున్నేడు.

సభలోని వారంతా నిశ్చలకపొయినారు.

తన చేతులతో పూలు జల్లతా సింహాసనం దెగ్గిరికి పిలుచుకోని వచ్చినాడు.

కదిరెప్పనాయుడికి ఏమీ అర్తంగాకుండా వుండాది.

బురద కాళ్ళతోనే సింహాసనం మింద కుర్చోబెట్టి, మెడలో పూలమాల వేసి, పన్నీరు జల్లి పట్టు శాలువా కప్పినాడు.

నుదుటన తిలకం దిద్ది, తన కిరీటాన్ని తీసి కదిరెప్పనాయుడికి పెట్టినాడు.

రాజమర్యాదలకి ఉక్కిరిబిక్కిరయిపోతా వుండాడు. ఊపిరి ఆడడం లేదు కదిరెప్పనాయుడికి.

అప్పుడు జనంవైపు చూసి,

''నేనుగాదు రాజుని ఈ రైతే రాజు. మీకేగాదు నాగ్గూడా అంత బువ్వ పెట్టేది ఈ రైతే. రాజు లేకపోయినా పరవాలేదు. రైతు లేకపోతే రాజ్జమే లేదు'' అనేసరికి సభలో హోరున చప్పట్లు మోగినాయి.

కొంతమంది పైగుడ్డలు ఎగరేసి ఈలలు వేసినారు.

''దేవరా! నాకేమీ పాలుపోవడం లేదు. బురద కాళ్ళతో సింహాసనం మింద కూర్చోబెట్టినావు. నీ కిరీటం పెట్టినావు. ఇవన్నీ నాకెందుకు. నేను ఏమి ఘనకార్యం చేసినా'' అన్నేడు కదిరెప్పనాయుడు.

''నీ స్వార్ధానికి కాకుండా ఊరు క్షేమంకోసం చెరువుని తవ్వినావు. అంతేగాదు మాచేత గూడా చెరువుని తవ్వించినావు'' అన్నేడు రాయలవారు.

కదిరెప్పనాయుడు ఆ మాటకి ఆశ్చర్యపొయ్యి,

''ఏమిటి దేవరా నువ్వనేది? నువ్వు గూడా చెరువుని తవ్వినావా?'' అన్నేడు.

''ఈ చేతులతో తవ్వినాను. ఒగరోజు ఎద్దుల వ్యాపారస్తులమని మీ దెగ్గిరికి ఇద్దురొచ్చినారు. వాళ్ళకి నువ్వు సంగటి పెడితే వాళ్ళు మాపటేల వరకు చెరువుని తవ్వినారు. గుర్తుందా? వాళ్ళు ఎవ్వరోగాదు నేను, మా మహామంత్రి తిమ్మరుసు'' అనేసరికి తిమ్మరసుకల్లా చూసినాడు కదిరెప్పనాయుడు.

తిమ్మరుసు చూసి నవ్వినాడు.

''అంతేగాదు. ఒగరోజు ఎనిమిదిమంది వచ్చి మిమ్మల్ని ఆటపాటలతో అలరించారు. వాళ్ళు నా అష్టదిగ్గజ కవులు. కతలు చెప్పి మిమ్మల్ని నవ్వించింది మా తెనాలి రామలింగ కవి'' అనేసరికి అష్టదిగ్గజాలవైపు చూసినాడు.

వాళ్ళు నవ్వుతూ ఆశీర్వదించారు.

''అంతేగాదు నా మంత్రులు, సామంతులు, భటులు అందరూ తలా ఒక చెయ్యివేసి చెరువుని తవ్వినారు'' అని భటులవైపు చూసి చేతులు చరిచినాడు.

బంగారుపాలెం మండలాదీసుడ్ని పెడరెక్కలు కట్టి రాయలవారి ముందు నిలబెట్టినారు.

''చెరువుని తవ్వినవారిని చెరసాలలో వేస్తానని బెదిరించినందుకు శిక్షగా ఈ మండలాదీసుని తల నరికి కోటగుమ్మానికి ఏలాడకట్టండి'' అని తిమ్మరసు ఆజ్ఞాపించినాడు.

అతడ్ని పట్టుకుపోయారు భటులు.

''ఏం కావాలో చెప్పు? ఇస్తాను. అగ్రహారాలు రాసిమ్మన్నా రాసిస్తాను. అర్ధరాజ్యం ఇమ్మన్నా ఇస్తాను'' అన్నేడు శ్రీకృష్ణదేవరాయలు.

''నాకు రాజ్యాలు ఎందుకు దేవరా? ఈ సింహాసనం మింద కుర్చోని వుంటే ముండ్లమింద కుర్చున్నట్టుండాది. ఈ కిరీటం పెట్టుకోనుంటే నెత్తికి గుండెత్తుకున్నెట్టు వుండాది. నేను రైతుని. మేడిపట్టడమే నాకు తగును. పట్టాకత్తి పట్టి రాజ్జమేలడం నాకు చేతగాదు. మీరు కోరమన్నారు కాబట్టి ఒక కోరిక కోరుతాను'' అన్నేడు కదిరెప్పనాయుడు.

చెప్పమన్నట్టు సైగజేసినాడు శ్రీకృష్ణదేవరాయలు.

''మీ రాజ్జెంలో ఊరికొక్క చెరువు తవ్వించండి. మీకు పుణ్యముంటుంది'' అని చెప్పి కిరీటం తీసి సింహాసనం మింద పెట్టి తలకి రుమాలు చుట్టుకోని తిరిగి చూడకుండా సక్కగా యలబారిపొయినాడు కదిరెప్పనాయుడు.

వెళ్ళిపోతున్న కదిరెప్పనాయుడ్ని చూసి ముసిముసిగా నవ్వినాడు మహామంత్రి తిమ్మరసు.

కిరీటం పెట్టుకుని సింహాసనం మింద కుర్చున్నాడు రాయలవారు.

''రైతు కోరిన కోరిక ప్రకారమే ఊరికొక్క చెరువుని తవ్విస్తాను'' అని సభలో ప్రకటించినాడు శ్రీకృష్ణదేవరాయలు.

అని పెద్దింటి దీపం కత చెప్పేసరికి మిగిలిన దీపాలు ఊలలేసినాయి.

"నాకు రాజ్యాలు ఎందుకు దేవరా? ఈ సింహాసనం మింద కుర్చోని వుంటే ముండ్లమింద కుర్చున్నట్టుండాది. ఈ కిరీటం పెట్టుకోనుంటే నెత్తికి గుండెత్తుకున్నెట్టు వుండాది. నేను రైతుని. మేడిపట్టడమే నాకు తగును. పట్టాకత్తి పట్టి రాజ్జమేలడం నాకు చేతగాదు. మీరు కోరమన్నారు కాబట్టి ఒక కోరిక కోరుతాను. మీ రాజ్జెంలో ఊరికొక్క చెరువు తవ్వించండి. మీకు పుణ్యముంటుంది."